# తెలంగాణ తేజ

పబ్లికేషన్స్ : తెలంగాణ

National telugu Daily



విలేకరులు కావలెను...

తెలంగాణ తేజ

తెలుగు జాతీయ దినపత్రిక

తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాల నుంచి

తెలంగాణ తేజ తెలుగు జాతీయ దినపత్రికకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మరియు మండల రిపోర్టర్లు కావలెను..

Follow : www.telanganateja.com

సంప్రదించాల్సిన నంబర్ : 90006 88122

voice for the better society



సంపుటి : 19 సంచిక : 42 ఆదివారం 23-11-2025 Chief Editor : L. Swamy Rao పేజీలు : 6 వెల : 2


# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది


**కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం**

**ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు**

**చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు**

**ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు**

**అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్,నవంబర్22**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సీఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.

# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

**పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ**




**హైదరాబాద్,నవంబరు 22:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్ట మైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రా ంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణన లోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహి ంచాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవం తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

**ఆత్మాహుతి బాంబర్ ఉమర్‌కు నిధులు**

**డాక్టర్లే నిధులు సమకూర్చారని గుర్తింపు**

**న్యూఢిల్లీ,నవంబర్22 :**

ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమవుతున్న కొద్దీ పలు కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు 2023 నుంచి కుట్రలు పన్నుతున్నట్టు సమాచారం ఇప్పటికే వెలుగులోకి రాగా, ఢిల్లీ పేలుడు కేసులో నిందితులుగా ఉన్న డాక్టర్లే స్వయంగా సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్‌కు నిధులు సమకూర్చినట్టు తాజాగా వెలుగుచూసింది. కేసులో నిందితులైన డాక్టర్లంతా కలిసి రూ.26 లక్షలు సమకూర్చి నట్టు తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్ రూ.5 లక్షలు, డాక్టర్ అదిల్ అహ్మద్ రాథర్ రూ.8 లక్షలు, డాక్టర్ ముఫర్ అహ్మత్ రాథర్ రూ.6 లక్షలు, డాక్టర్ ఉమర్ రూ.2 లక్షలు, డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు కంటిబ్యూట్ చేసినట్టు చెబుతున్నారు. పోగుచేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేం దుకు డాక్టర్ ఉమర్‌కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదాలోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరోవైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారంపై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది. అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

# సత్యసాయి ఆశిస్సులతో అగ్రస్థానానికి భారత్

**సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**సాయ సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్**



**పుట్టపర్తి,నవంబర్ 22**

సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుదైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

## ఆటలలో విజయ దుందుభి మోగిస్తున్న

# దేవంపల్లి గురుకుల విద్యార్థులు

**జాతీయ, రాష్ట్రస్థాయిలో యోగలో రాణిస్తున్న దేవంపెల్లి గురుకుల విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపా ల్ గోలి జగన్నాథం**



**తేజ న్యూస్ నవంబర్ 22 (కరీంనగర్)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ ప్రతిభ గురుకుల విద్యాలయం దేవంపల్లి, మానకొండూరు మండలంలోని విద్యార్థులు యోగాలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ రకాలైన పథకాలు సాధించారు. హై స్కూల్ స్థాయిలో పురాణం దీపక్ యోగాలో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించారు. ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో జరిగిన యోగా పోటీలు పంజాబ్, అస్సాం, హిమాచల్ ప్రదేశ్ లలో ప్రథమ స్థానంలో నిలిచారు. త్వరలో జార?ండ్లో జరగబోయే యోగా పోటీలలో పాల్గొనబోవుచున్నారు. ఇదే యోగాలో మరో విద్యార్థి తిట్ల హర్షిత్ బాలాజీ రాష్ట్ర, జాతీయస్థాయిలో హిమాచల్ ప్రదేశ్,తమిళనాడులో జరిగిన పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి యోగాలో ప్రథమ స్థానంలో బంగారు పతకాన్ని సాధించడం జరిగింది త్వరలో జరగబోయే పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు గోలి జగన్నాథం విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆది. కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. రేణుక అధ్యాపకులు శివప్రసాద్, మనోహర్, ఉపాధ్యాయ కార్యదర్శి నరసింహ చారి, కార్యాలయ పర్యవేక్షకులు గుర్రం శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, శివప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

**వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు**

హైదరాబాద్,నవంబర్ 22: మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# కొత్తపల్లిలో 45 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం -ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ల మంజూరు

## నూతన మహిళా సంఘ భవనానికి శ్రీకారం - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..



**తెలంగాణ తేజ నవంబర్ - 22 పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

పెద్దపల్లి మండలం లోని కొత్తపల్లి గ్రామంలో రూపాయలు 45 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు అలాగే నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనుల కోసం స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి మండలం లోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు వేస్తూ దశల వారీగా ప్రగతిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో రూ. 67 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత బస్సు, 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం పంపిణి గ్యాస్ సబ్సిడి, ఇతర సంక్షేమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం జరుగుతుందని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసి లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో బంగారు పతకం సాధించిన రఘుకు ఘన సన్మానించిన సీనియర్ క్రీడాకారులు

**తేజ న్యూస్ (కరీంనగర్/ జమ్మికుంట )**

ఇటీవల భూటాన్ దేశ రాజధాని థింపు లో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో భారత దేశం తరపున 35 సంవత్సరాల విభాగంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుపుల రఘు భారతదేశ తరపున పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి దేశానికి స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా శనివారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మాజీ జాతీయ హాకీ క్రీడాకారులు , మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఆయన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత రఘును ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు క్రీడలు కలల రంగాలలో రాణించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు, గత ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేకమైన బడ్జెట్ ని కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహించారని అన్నారు, ఏ విధంగా నాడు పాలిస్తున్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా క్రీడాకారులకు చేయూతనందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.నాటి నుండి నేటి వరకు క్రీడలకు పుట్టినిల్లుగా జమ్మికుంట క్రీడాకారులు క్రీడా రంగాలలో అంచలంచలుగా ఎదుగుతూ జమ్మికుంట



గడ్డకు గొప్ప ఖ్యాతిని తీసుకువస్తున్నారని కొనియాడారు.యువత చెడు వ్యసనాలకు మద్యం ధూమపానం గంజాయి డ్రగ్స్ లాంటి అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు అన్ని రంగాలలో సత్ప్రవర్తనలతో ఎదుగుతూ తమ తల్లిదండ్రులు కలలు కన్న కలలను నిజం చేసే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) రామ్ రాజబాబు, ఎగిత అశోక్ సమ్మయ్య, శ్రీనివాస్, విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు మారపల్లి మొగిలయ్య,జయ భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ప్రతాపరెడ్డి, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్, న్యాయవాదులు నక్క సత్యం పవన్ కుమార్, కనుకం తిరుపతి, డాక్టర్ తిరుపతి, పాక సతీష్, పాస్టర్ జాషువ, రావుల లింగారెడ్డి, పంజాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పొరుగుసేవల ఉద్యోగులు ఇఎస్ఐ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి

## - ఆర్.జి.త్రీ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు



**రామగిరి తెలంగాణ తేజ :01**

పొరుగుసేవల ఉద్యోగులు ఇఎస్ఐ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.శనివారం జి.ఎం కార్యాలయం నందు పొరుగుసేవల (కాంట్రాక్టు) ఉద్యోగుల కోసం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఇ.ఎస్.ఐ) క్రింద కాంట్రాక్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సదుపాయాలపై సంబధిత కాంట్రాక్టర్ల కు అవగాహన సదస్సును నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు క్రింద పని చేయు పౌర నిర్వహణ, మరమ్మత్తు పనులు, హౌస్ కీపింగ్, భద్రత, రవాణా, తోటల పెంపకం, నర్సరీలు వంటి ఉద్యోగాలను పొరుగుసేవల క్రింద పనిచేయు వారిని దృష్టిలో పెట్టు కొని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా సహాయ, సహాకారములు అందజేయుట, విధి విధానంపై సంబధిత కాంట్రాక్టర్ల లకు ఈ అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఇఎస్ఐ స్కీం బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లడుతూ సింగరేణి పొరుగుసేవాల క్రింద పని చేయు చేయు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఇఎస్ఐ స్కీం ద్వారా వైద్య చికిత్సను అందించాలని గతంలో కాంట్రాక్టర్ల ఉద్యోగుల సంఘాలు నుండి వచ్చిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని ఇఎస్ఐ పోర్టల్‌లో కాంట్రాక్టర్, వారి ఉద్యోగుల నమోదుపై అందించే ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవడానికి కాంపిటెంట్ అథారిటీ ఆమోదం తెలిపినది, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం సామాజిక బీమా రాష్ట్ర బీమా చట్టం, 1948లో నిర్వచించిన విధంగా 'ఉద్యోగులను' అనారోగ్యం, ప్రసూతి, ఉద్యోగుల గాయాలు అకాల మరణం మొదలగు వంటి వాటి నుండి బీమా చేయబడిన వ్యక్తులకు, వారి కుటుంబాలకు వైద్య సంరక్షణ అందించడానికి రూపొందించ బడినదని తెలిపారు.కాంట్రాక్ట్ లో పని చేయు ఉద్యోగులు నెలవారీ జీతం రూ.21,000 /- కంటే తక్కువ, ఉద్యోగులతో పాటు వారిపై ఆధారపడిన వారికి వర్తించే తక్కువ ఆదాయ వర్గ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు, ఇతర అనారోగ్య ప్రయోజనాలను విస్తరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ల ను స్థాపించిందని, ఉద్యోగి వైద్య ఖర్చుల భారం పడకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని, కాంట్రాక్టర్లు ఇట్టి విషయాలపై అవగాహన పెంచుకొని కాంట్రాక్టు ఉద్యోగులకు తెలియజేయాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, సివిల్ డిజిఎంరాజేంద్ర కుమార్, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ శ్రీహర్ష, వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఎం .రజిత

**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ)**

నవంబర్ 22, శనివారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత. తెలంగాణ డయాగ్న స్టికె సెంటర్ ను, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించే రక్త నమోనా పరీక్షలను, రిజిస్టర్ ను పరిశీలించి సరియైన రిపోర్టులు అందించి ప్రజల వ్యాధులను అరికట్టులలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. తంగళ్ళపల్లి




మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్లను పరిశీలించి, చిన్నపిల్లల తల్లిదండ్రులకు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి పిల్లలకు సకాలంలో టీకాలు తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేయవలసిందిగా మండల వైద్యాధికారి డాక్టర్ స్నేహ తో పాటు వైద్య సిబ్బందికి సూచించారు

# మృతురాలు కుటుంబానికి ఆత్మీయ పరమార్శ అంబేద్కర్ ఇస్ట్ దార మధు



**తెలంగాణ తేజ నవంబర్ - 22 పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామంలో పనికెల మల్లమ్మ ఈ నెల 12న ఆరోగ్యంబాగా లేక మరణించినది. ఈ సందర్భంగా శనివారం రోజున అంబేద్కర్ ఇస్ట్ దార మధు మృతురాలు ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు పనికెల ప్రదీప్, మాల సంఘం నాయకులు చీదురు నరేందర్, మాజీ అధ్యక్షులు కూతురు రాజేందర్, మామిడి రమేశ్, సభ్యులు కూతురు కిరణ్, మామిడి అశోక్, జమ్మికుంట మాల సభ్యులు మామిడి రఘుపతి, మామిడి తిరుపతి లు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**

(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 22,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు కూరగాయలు పరిశీలించారు మెనూ ప్రకారం చికెన్, మటన్ కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు ఈ సందర్భంగా విద్యాలయం లో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు తాము అనుకున్న ఉద్యోగాలు ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు

**పీ హెచ్ సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

# నిరుపేద కుటుంబ పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన పుల్లూరి వెంకటయ్య కి ముగ్గురు కుమార్తెలు ఉండగా, వారిది నిరుపేద కుటుంబం. ఆయన చిన్న కుమార్తె స్వప్న వివాహం 26-11-2025 (బుధవారం) న జరగనున్న సందర్భంగా, కుటుంబానికి అండగా నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి 5,000 రూపాయల ఆర్థిక సహాయం పంపించారు.ఈ ఆర్థిక సహాయాన్ని అరెపల్లి నవీన్, %జ౧%. రమేష్, నాగార్జున్, వంశీ, రాజు తదితరులు కలిసి వధువుకు అందజేశారు.

# రైస్ మిల్లు పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



(తెలంగాణ తేజ రాయికల్ నవంబర్:22)
రాయికల్ పట్టణంలోని 10వ వార్డు మార్కెట్ వాడలో ఉన్న రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు కాలనీ వాసులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైస్ మిల్లులో వడ్లు బియ్యంగా మార్చడంలో వచ్చే సన్నపు ధూళి వలన పెద్దలు, చిన్నారులు తరచూ అనారోగ్యాలకు గురవుతున్నామని, ఆస్పత్రులకు వెళ్ళినప్పుడల్లా వేలకు వేలు ఖర్చుల పాలవుతున్నామని చెప్పారు. కాలనీ వాసులు మరణానికి చేరువ కాకముందే రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని, ఇళ్లకు దూరంగా రైస్ మిల్లును తరలించాలని వినతిపత్రంలో కోరామన్నారు. ఈకార్యక్రమంలో అంతడ్పుల రాజయ్య, సుంకే గంగారాజం, అగ్గిమల్ల హన్మాండ్లు, సుంకె రాజేందర్, నిగ స్వామి, దొనకంటి రాజేందర్, ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతరం సేవలందించే
# పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం

**జిల్లా ఎస్పీమహేష్ బి గీతే ఐపీఎస్**

**పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం**



(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 22,
శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ తెలిపారు శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని,పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈశిబిరాలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో నేత్ర వైద్యుల బృందం పాల్గొని కంటి ఆరోగ్య పరిశీలన,దృష్టి సమస్యల నిర్ధారణ, అవసరమైన మందులు, సూచనలు అందించారు. రోజువారీ ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని,వైద్యులు పేర్కొన్నారు.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు మొగిలి, శ్రీనివాస్ ,రవి,నాగేశ్వరరావు, మధుకర్, ఆర్ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్ఐ లు , పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎన్‌సిసి అవతరణ దినోత్సవం



(తెలంగాణ తేజ రాయికల్ నవంబర్:22)
రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి అవతరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు సైనిక శిక్షణ ఇచ్చి అత్యవసర పరిస్థితుల్లో సేవల నిమిత్తం సిద్ధంగా ఉంచడం ఈ సమస్త ప్రధాన లక్ష్యంఅని స్కూలు రోజులనుంచి తలపై ఎర్రటి కుచ్చులుగల టోపి తో ఖాకీ దుస్తులు ధరించి శిక్షణ తీసుకునే విద్యార్థులనే ఎన్.సి.సి. స్టూడెంట్స్ అంటాము . నేటి చిన్నారులే రేపటి పౌరులు . క్రమశిక్షణాయుత , దేశభక్తిగ పౌరులను తయారుచేయడమే ఎన్.సి.సి. ముఖ్య ఉద్దేశము . ఎన్.సి.సి. లో చేరే పిల్లలు దృఢ చిత్తము తో శిక్షణ సాగిస్తుంటారు . ఎన్ సి సి సర్టిఫికెట్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగ అవకాశాలకు తోడ్పడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కార్మికులకు ఉపాధి మహిళలకు ఆత్మ గౌరవం

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**




(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 22,
ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో "మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి" కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు.అంగన్వాడీ ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య, వైస్ ఛైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు సహా, 37 మంది మావోయిస్టుల లొంగుబాటు



తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో
డీజీపీ ఎదుట లొంగిపోయిన 37మంది మావోయిస్టులు - వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు - మిగతా వాళ్లు కూడా త్వరగా లొంగిపోవాలని సూచించిన డీజీపీఅజ్ఞాతంలో ఉన్న 37 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నారాయణ అలియాస్ రమేశ్, రాష్ట్ర కమిటీ మరో సభ్యుడు సోమ్‌దా అలియాస్ ఎర్ర కూడా లొంగిపోయారని వెల్లడించారు. మిగతా వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, 9 మంది ఏరియా కమిటీ సభ్యులున్నట్లు డీజీపీ వెల్లడించారు. వారి నుంచి రెండు ఏకే 47లు, 4 ఎస్ఎల్ఆర్‌లు, 303 తుపాకులు, 343 తూటాలు అప్పగించారని చెప్పారు. మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారేనని డీజీపీ తెలిపారు. ఖమ్మం డివిజనల్ కమిటీకి చెందిన వారు 9 మంది, దక్షిణ బస్తర్ కమిటీకి చెందిన వారు 22 మంది ఉన్నట్లు వివరించ్చారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలు కూడా అప్పగించారని అన్నారు. పార్టీ పరమైన విభేదాలు, భద్రతాపరమైన సమస్యలు, అనారోగ్య కారణాల వల్ల మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలిపారు.

**పునరావాస ప్యాకేజీ అందిస్తాం :**
కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్‌పై రూ.20 లక్షల రివార్డు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు, లొంగిపోయిన అందరిపై కలిపి రూ.1.41 కోట్ల రివార్డు ఉందని, అది వారికే అందజేస్తామని డీజీపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తామని ఆయన పేర్కొన్నారు. సెంట్రల్ కమిటీలో తెలంగాణ వాళ్లు ఇంకా ఐదుగురు ఉన్నారని, మిగతా వాళ్లు కూడా త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు.

**బయటకు ఎంత త్వరగా వస్తే అంత మంచిది :**
రాష్ట్రానికి చెందిన 59 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని, వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు డీజీపీ తెలిపారు. 10 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారని, అజ్ఞాతంలో ఉన్నవారు ఎంత త్వరగా బయటకు వస్తే అంత మంచిదన్నారు. ప్రభుత్వ, రెవెన్యూ అధికారులు, రాజకీయ నాయకులు, మీడియా ఇలా ఎవరి ద్వారా అయినా మావోయిస్టులు బయటికి రావచ్చని తెలిపారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని సీఎం రేవంత్ రెడ్డి కూడా పిలుపునిచ్చారని గుర్తు చేశారు. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సెంట్రల్ కమిటీలో ఉన్నారని డీజీపీ తెలిపారు. పోలీసుల ముందుకు వచ్చిన వారికి పూర్తి భద్రత ఉంటుందని, లొంగిపోయిన వారికి ఎలాంటి వేధింపులు ఉండవని హామీ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీని దేవ్‌జీ లీడ్ చేస్తున్నారని చెప్పేందుకు కచ్చితమైన సమాచారం లేదని, దేవ్‌జీ, గణపతి కూడా లొంగిపోయేందుకు వస్తే సంతోషిస్తామన్నారు. హిడ్మా లొంగిపోయిన తర్వాత పోలీసులు కాల్చి చంపేశారనేది వాస్తవం కాదన్నారు. గడిచిన 11 నెలల్లో 465 మంది మావోయిస్టులు రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయారని తెలిపారు మిగతావారు కూడా లొంగిపోండి : మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి ఎవరనేది తమకు ఇంకా తెలియదని కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ చెప్పారు. పార్టీకి చెప్పిన తర్వాతే లొంగిపోయామని, మిగతా వారు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల నియోజకవర్గ "మహిళలకు జిల్లా కేంద్రంలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి " కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**



(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 22,
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో " మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి " కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు చీరలు మన సంస్కృతి ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో130 మ్యాక్స్ సొసైటీలు6000 మంది కార్మికులకు ఉపాధి లభించదని వెల్లడించారుఅర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం దశలు,రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు సంఘాల్లోని మహిళలకు రుణ బీమా ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు అంగన్వాడీ ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్ షిప్ కప్ సీజన్ -1 విజేతగా సజ్జు జట్టు

## హెూరాహెూరీగా సాగిన ఫైనల్ మ్యాచ్



**మందమర్రి నవంబర్ 22 (తెలంగాణ తేజ న్యూస్)**
ఫ్రెండ్ షిప్ కప్ సీజన్-1క్రికెట్ టోర్నీలో ప్రత్యర్థి జట్టుపై 42 పరుగుల తేడాతో ఘన విజయం సొంతం చేసుకుంది. మందమర్రి పట్టణం సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం వేదికగా వారం రోజులుగా జరిగిన ఫ్రెండ్ షిప్ కప్ సీజన్-1క్రికెట్ టోర్నీ శనివారంతో ముగిసింది. ఈ క్రికెట్ టోర్నీలో సజ్జు జట్టు వండర్ స్టోన్స్ జట్టు ఫైనల్ కీ చేరుకోగా మొదటగా బ్యాటింగ్ కు దిగిన సజ్జు జట్టు12 ఓవర్లలో 109 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యాన్ని ఛేదించేందుకు బ్యాటింగ్ కు దిగిన వండర్ స్టోన్స్ జట్టు పది ఓవర్లలో 67 పరుగులకు ఆల్ అవుట్ అయింది. దీంతో సజ్జు జట్టు 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పోటీల అనంతరం విజేతలకు మొదటి ద్వితీయ బహుమతులు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన సాయి ధారావత్ ను మేన్ ఆఫ్ ద మ్యాచ్ వరించింది. ఈ టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన దార శశి నీ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ వరించింది. సజ్జు జట్టులోని పచ్చమట్ల శ్రీకాంత్ 19 బంతుల్లో 31 పరుగులు, ధార శశి 12 బంతుల్లో 28 పరుగులు సాధించడంతో పాటు బౌలింగ్లో సజ్జా జట్టు క్రీడాకారుడు సాయి ధరావత్ 3 ఓవర్లు బౌలింగ్ చేసి 17 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసి మాన్ అఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ క్రీడల వలన యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్నారని క్రీడలు యువతను మంచి మార్గంలో ప్రయాణించడానికి ఒక మంచి వేదిక అని అన్నారు. క్రీడల పట్ల దృష్టి పెట్టడంతో వారి ఆలోచన చెడు మార్గాల గుండా ప్రయాణించకుండా చేస్తుందన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపితే మా వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తామని తెలిపారు. అనంతరం ఈ పోటీలను నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్న ఆర్గనైజర్స్ తిరుపతి రెడ్డి ని ఆయన శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో అభివృద్ధి పనులకు శుభారంభం

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**
మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో అభివృద్ధి కొరకు మంజూరైన పలు పనులను ఈరోజు భూమి పూజ చేసి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందే గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు మరియు మురికి కాలువల నిర్మాణ పనులు 8 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రన్నీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..అనంతరం మిరుదొడ్డి మండల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు..ఇట్టి కార్యక్రమంలో మిరుదొడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ సర్పంచ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు,సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం - పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్



**మందమర్రి నవంబర్ 22 (తెలంగాణ తేజ న్యూస్)**
పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యం కోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోతుకు సుదర్శన్ లు అన్నారు. మందమర్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేకానంద ఆదేశాల మేరకు శనివారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మంకు రమేష్, ఎండీ జావిద్ ఖాన్, మాయ తిరుపతి, కడారి జీవన్ కుమార్, బొల్గాం భద్రయ్య గౌడ్, అన్నం మధుకర్, వెంకటేష్, సతీష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సిద్ధాంతాన్ని పంచుకుందాం..

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతాన్ని ప్రపంచంతో పంచుకుందామని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రతి భక్తులు శాంతికి ప్రతినిధి కావాలని, ప్రి ఇల్లు సేవకు కేంద్రం కావాలని, ప్రతి భూభాగం సత్యం, శాంతి, అహింసలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ ఐదు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరచాలన్నారు. బాబా మనకిచ్చిన సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమంటే ఆయన ఆశయాల సాకారానికి పని చేయడమేనని స్పష్టం చేశారు. ప్రపంచంలో శాంతి, సంతోషం నెలకొనాలనే ఆయన ఆకాంక్షలనె నెరవేరుద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

**నీటి ప్రాజెక్టుల కోసం తాకట్టు పెట్టాలనుకున్నారు..**

సత్యసాయిబాబా మానవత్వానికి నిదర్శనంగా సీఎం చంద్రబాబు ఒక సంఘటనను ప్రస్తావించారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో సత్యసాయిబాబా మేజర్ నీటి ప్రాజెక్టులను చేపట్టారన్నారు. అనంతపురం, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో నీటి కొరతను తీర్చేందుకు ప్రాజెక్టును చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పనులను పూర్తి చేయడానికి ఒకానొక సందర్భంలో ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలనుకున్నారన్నారు. విషయం తెలుసుకున్న భక్తులు బాబా వద్దకు చేరుకొని విరాళాలను ఇవ్వడంతో ప్రాజెక్టు ఊపందుకుందన్నారు. అది సత్యసాయిబాబాకు మానవత్వం పట్ల ఉన్న నిబద్ధతను సూచిస్తుందన్నారు.?

**కోటీశ్వరుల పిల్లలు పేదల సేవ చేస్తారు..**

సత్యసాయి సన్నిధిలో కోటీశ్వరుల పిల్లలు పేదలకు సేవ చేయడం తన కళ్లారా చూశానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అలా సేవా భావాన్ని అలవరచుకునేందుకు వారి తల్లిదండ్రులు పంపడం నిజంగా గొప్ప విషయమన్నారు. సత్యసాయి సన్నిధిలో ఎటువంటి బేధభావాలకు తావులేదన్నారు. 140 దేశాల్లో 2వేలకు పైగా శాఖలతో రిజిస్టర్ అయిన సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కు 7.50 లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారని..!! వెల్లడించారు.?

# మంత్రిని కలిసి సంఘ భవన నిర్మాణానికి సహకారం కోరిన కమిటీ సభ్యులు

**తేజ, కరీంనగర్ ,(నవంబర్ 22):-**



ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం కరీంనగర్ జిల్లా యూనియన్ నూతన హడాక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అధ్యక్షతన సహకార సంఘం నూతన కార్యవర్గం రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కరీంనగర్ పద్మానగర్ లోని సంఘం భవన నిర్మాణానికి సహకారం అందించి సంఘం అభివృద్ధి కి కృషి చేయాలని హైదరాబాద్ లోని మంత్రి ఇంటి వద్ద కలిసి కోరారు. ఈ సందర్భంగా మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సహకార సంఘం అభివృద్ధి కి తనవంతు సహకారం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వం అని అన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న, దానే ఓదెలు, కాల్వ సురేష్, అగిత రవిందర్, చిగుర్ల శ్రీనివాస్, ముక్కెర సదానందం, దాడి ఆంజనేయులు, దాడి సదయ్య, చౌటపల్లి రంజిత్, తదితరులున్నారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షులు కామ్రెడ్డి రాంరెడ్డి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు దుబాసి చందు,ములగోని వెంకటేష్,దుబ్బసి అజయ్,బడుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పార్క్ కుంగ్ ఫు అకాడమీలో దేహదారుఢ్య పరీక్షలు



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 22,**
శనివారం రోజున స్థానిక సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ వెంకంపేట నందు స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందమందికి దేహదారుడ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మాస్టర్ రాజేశం, ట్రెజరర్ మాస్టర్ సయ్యద్ యాకూబ్ , మాస్టర్ రాములు, కదీర్, సాజిద్, హాజరయ్యారు. దేహదారుడ్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా మాస్టర్ రాజేశం వ్యవహరించారు ఇట్టి కార్యక్రమాన్ని మాస్టర్ రాజేశం జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. దేహదారుడ్య పరీక్షలు ఎల్లో బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు నిర్వహించడం జరిగింది.కుంగ్ ఫు విద్యార్థిని విద్యార్థులు చేసిన విన్యాసాలు,కటాస్, హ్యాండ్ మూమెంట్స్, నాంచాక్, డబల్ నాంచాక్, స్టిక్, మరియు స్వార్డ్, టోన్ఫా ఫిట్ లు చాలా అద్భుతంగా ప్రదర్శించారు వివిధ రకాల బెల్టులు పొందిన వారి వివరాలు. బ్లాక్ బెల్ట్ విభాగం జోర్రిగల వేణు, గజ్జెల శ్వేదిక, లింగం శ్లోక, కంచర్ల శ్రీనిక, కొండ శ్రీరామ్ లు బ్లాక్ బెల్ట్ సాధించారు అలాగె బ్రౌన్ బెల్ట్ విభాగంలో కోడం చైతన్య గౌతమ్ఆనంద్, జావ్వాజీ అబిమన్యు, అజయ సాయి జయసాయి, గౌరవ్, యుతిక శ్రీతిక్,ఎల్లే ప్రణవి, అస్లాం కౌశిక్ లు సాధించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి

## రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

## కేకే ఓసి ప్లాంటును సందర్శించిన డైరెక్టర్ తిరుమలరావు



**మందమది నవంబర్ 22 (తెలంగాణ తేజ న్యూస్)**
విధి నిర్వహణలో ఉద్యోగులందరూ జాగ్రత్తలు వహిస్తూ రక్షణ సూత్రాలు పాటిస్తూ పనులు చేయాలని సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఏం తిరుమల రావు సూచించారు. శనివారం మందమర్రి ఏరియాను సందర్శించడానికి వచ్చిన ఆయనకు ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణఖని ఉపరితల గని ప్రాజెక్ట్ లోని ఓబి ప్లాంటును సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ పాఠశాల సమీపంలోని 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించి, ప్రాజెక్టు జరుగుతున్న పనులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న అందరూ విధి నిర్వహణలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని రక్షణ సూత్రాలు పాటిస్తూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం లలితేంద్ర ప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ఈఎం బాలాజీ భగవతి ఝూ, ఎస్టిపిపి ఏజిఎం ఎస్.శ్రీనివాస్, కేకే ఓసి మేనేజర్ రామ రాజు, డివై ఎస్ఈ ఈఎం నరేష్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# లచ్చ పేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని పరామర్శించిన దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**
దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట లో సీనియర్ జర్నలిస్టు ఉప్పునూతుల ప్రవీణ్ కుమార్ గౌడ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల, ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .వారితోపాటు ఆస శరభయ్య, మహమ్మద్ రఫీక్, శ్రవణ్ కుమార్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, తాడెం వెంగళరావు, కోమటిరెడ్డి పద్మా రెడ్డి ఉన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణే ప్రథమ లక్ష్యం: సీపీ గౌష్ ఆలం

**వాగీశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన**

**రాజీవ్ రహదారి, రేణికుంట తదితర 'బ్లాక్ స్పాట్'ల పరిశీలన**



**కరీంనగర్ క్రైమ్ తేజ:**

కరీంనగర్: రోడ్డు ప్రమాద రహిత కరీంనగర్ సాధనే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు కరీంనగర్ వాగీశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని, రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలు మరియు వాటి నివారణ మార్గాలపై విద్యార్థులకు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.

యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని సీపీ సూచించారు.

**బ్లాక్ స్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన:**

ప్రమాదాల నివారణలో భాగంగా సీపీ ఇటీవల రాజీవ్ రహదారి, రేణికుంట, నుస్తులాపూర్, కొత్తపల్లి మరియు అల్గునూరు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' (బ్లాక్ స్పాట్స్) లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సం

## ముగిసిన "షీ-లీడ్స్" మహిళా పోలీసుల శిక్షణ కార్యక్రమం: సీపీ గౌష్ ఆలం

**క్షేత్రస్థాయి విధుల్లో 'మహిళా బ్లూ కోల్ట్స్'.. ప్రజలకు ముఖ్యంగా మహిళలకుమరింత భరోసా**

**102మంది మహిళా సిబ్బందికి ముగిసిన ప్రత్యేక శిక్షణ**

**కరాటే, మానసిక ఒత్తిడి, నిరసనల నిర్వహణపై అవగాహన**

**కరీంనగర్ క్రైమ్ తేజ:**




పోలీసు శాఖలో మహిళా ఉద్యోగులు కేవలం కార్యాలయ విధులకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించేలా కరీంనగర్ కమిషనరేట్ తీసుకున్న 'షీ-లీడ్స్' (శి -లీడ్స్ ) కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. కమిషనరేట్ కేంద్రంలో రెండు దశల్లో 102 మంది మహిళా కానిస్టేబుళ్లు, షీ-టీమ్స్ సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.క్షేత్రస్థాయి సవాళ్లకు సమగ్ర శిక్షణఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. "మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను సమర్థవంతంగా రక్షించగలం" అని ఉద్ఘాటించారు. శారీరక, మానసిక దృఢత్వమే లక్ష్యంగా ఈ శిక్షణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కేవలం మాటల్లో కాకుండా చేతల్లో 'మేమున్నాం' అనే భరోసాను కల్పించేలా మహిళా బ్లూ కోల్ట్స్ సిద్ధమయ్యారని

## పోక్సో కేసుల్లో 60 రోజుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలి

**రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం.**

**పోలీస్ స్టేషన్ల నిర్వహణ, సైబర్ నేరాల అవగాహనపై అధికారులకు దిశానిర్దేశం.**

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం.**




**కరీంనగర్ క్రైమ్ తేజ:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై నవంబర్ నెలకు సంబంధించిన నేర సమీక్షా సమావేశం (క్రైమ్ రివ్యూ మీటింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలోని ముఖ్యాంశాలు: పోక్సో చట్టం కేసులు:కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం 63 పోక్సో కేసులు దర్యాప్తులో ఉన్నాయని, ఇందులో 32 కేసుల్లో నిర్ణీత గడువులోగా ఛార్జ్

# లేబర్ కోడును వ్యతిరేకిస్తూ నిరసన

**విధులకు నల్ల బ్యాడ్జీలతో హాజరు - కార్మిక హక్కులు హరించే ప్రయత్నం**

**యూనియన్లు ఏకమై వ్యతిరేకించాలి - సిఐటియు ఏరియా బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి**




**మందమర్రి నవంబర్ 22 (తెలంగాణ తేజ న్యూస్)**

కొట్లాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ సమస్యలపై పోరాడే కార్మిక సంఘాలను బలహీనపరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ అమలును నిరసిస్తూ ఏరియా వ్యాప్తంగా గనులు డిపార్ట్మెంటులలో సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులందరూ నిరసన తెలిపారు. మందమర్రి ఏరియా లోని అన్ని గనులు డిపార్ట్మెంటులలో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధాన లేబర్ కోడు అమలను నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షుడు వెంకటస్వామి కార్యదర్శి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, లేబర్ కోడ్ అమలు కావడం ద్వారా కార్మికుల హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, సమస్యల పరిష్కారం కోసం పోరాడే కార్మిక యూనియన్లు బలహీన పడిపోతాయని చెప్పారు. కార్పొరేట్ వ్యవస్థను పటిష్టం చేసేందుకే కార్మికులకు హక్కులు లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలన్నీ ఏకమై కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు ఆదర్శ్ దెబ్బటి.తిరుపతి, నాగవెల్లి.శ్రీధర్ కుక్కల.శ్రీను,అమీర్ సురేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దారుల జిల్లా అధ్యక్షుడిగా సతీష్ కుమార్

**జిల్లా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోను సన్మానించిన కార్యాలయ సిబ్బంది**



**మందమర్రి నంబరు 22 (తెలంగాణ తేజ న్యూస్)**

మంచిర్యాల జిల్లా తెలంగాణ తహసీల్దార్ అధ్యక్షుడిగా మందమర్రి ఎంఆర్ఓ సతీష్ కుమార్ ఎంపికయ్యారు. మందమర్రి పట్టణం తహసిల్దార్ కార్యాలయంలో శనివారం కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం సమర్పించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టి జి టి ఏ జిల్లా అధ్యక్షుడిగా స్థానిక ఎమ్మార్వో సతీష్ కుమార్ ఎంపిక కావడం సంతోషకరమని, జిల్లాస్థాయిలో బాధ్యతలను స్వీకరించి మరిన్ని ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు సేవలు కొనసాగిస్తూ ముందుకు సాగాలని సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్ష పదవి ఎన్నికలు

**డిసెంబర్ 10న ఎన్నికలకు ముహూర్తం**

**పోటీ అభ్యర్థుల్లో ఉత్సాహం**



**మందమర్రి నవంబర్ 22 (తెలంగాణ తేజ న్యూస్)**

మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షుడి పదవీకాలం ముగిసిన సంవత్సరకాలం అనంతరం మార్కెట్ ప్రాంతంలో ఎన్నికల ఏర్పాటుకు సన్నహాలు మొదలయ్యాయి. మందమర్రి మార్కెట్ విజయ్ సూపర్ మార్కెట్ దుకాణ సముదాయం ముందు శనివారం జరిగిన సమావేశంలో మార్కెట్ వ్యాపారుల అధ్యక్ష పదవి ఎన్నిక కోసం ఎలక్షన్ నిర్వహించడానికి తీర్మానం చేశారు. ఇందులో భాగంగా డిసెంబర్ 10న ఎన్నికల తేదీని ఖరారు చేయడంతో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న అభ్యర్థుల్లో ఉత్సాహం పెరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం గవర్నింగ్ బాడీ, అడా హగ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. గవర్నింగ్ బాడీగా కర్ర మహేందర్ రెడ్డి రొడ్డమోహన్, అడహాక్ కమిటీ సభ్యులుగా బీరం రవి, కట్ల మోహన్, మాయ శ్రీనివాస్, తౌటం శ్రీనివాస్ పిట్టల సుధాకర్ లను ఎన్నుకోవడం జరిగింది.

## పేగు తెంచుకు పుట్టిన బిడ్డకు వెల.. 5 లక్షలకు బేరం

**- 7 రోజుల పసికందు విక్రయ యత్నం భగ్నం**

**- కరీంనగర్ టూ టౌన్ పోలీసుల మెరుపు దాడి**

**- తల్లితో సహా మధ్యవర్తుల అరెస్ట్**



పురిటి వాసన కూడా పోకముందే, కేవలం 7 రోజుల వయసున్న పసికందును విక్రయించడానికి యత్నించిన ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పేదరికం, భర్త వదిలేసాడన్న కారణంతో కన్నతల్లే బిడ్డను అమ్మకానికి పెట్టడం, దానికి మధ్యవర్తులు సహకరించిన ఘటన నగరంలో కలకలం రేపింది.

**ఘటన వివరాలు:**

వైజాగ్ కు చెందిన శీలం సాయిశ్రీ (22) అనే మహిళకు భర్తతో విబేధాలు రావడంతో గర్భిణిగా ఉన్న ఆమెను హైదరాబాద్ కు చెందిన స్నేహితులు అభినవ్, హీనా ఆశ్రయం కల్పించారు. నవంబర్ 14న సాయిశ్రీ గాంధీ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, సాయిశ్రీ ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకున్న అభినవ్, హీనా.. బిడ్డను పోషించడం కష్టమని, ఎవరికైనా అమ్మితే డబ్బులు వస్తాయని ఆమెను నమ్మించారు. ఇందుకు సాయిశ్రీ ఒప్పుకోవడంతో, హీనా తనకు తెలిసిన పల్లవి, భవాని అనే మధ్యవర్తుల ద్వారా కరీంనగర్ లో బేరం కుదుర్చుకున్నారు.నాటకీయ పరిణామాలు:రూ. 5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్న ముఠా, నవంబర్ 20న కారులో (అశోక్ అనే డ్రైవర్ తో) కరీంనగర్ చేరుకున్నారు. స్థానిక పెళ్లిళ్ల బ్రోకర్ భవాని సూచన మేరకు నగరంలోని ఆర్య ఆసుపత్రి వద్దకు వెళ్లి బిడ్డను కొనుగోలుదారులకు చూపించారు. అయితే అక్కడ డబ్బుల విషయంలో గొడవ జరగడం, అనుమానాస్పదంగా వ్యవహరించడాన్ని గమనించిన ఓ ఆటో డ్రైవర్ వెంటనే 'డయల్ 100'కు సమాచారం అందించారు.?పోలీసులు అప్రమత్తం కావడంతో భయపడిన ముఠా అక్కడి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించింది. నిందితులను కిసాన్ నగర్ పెళ్లిళ్ల బ్రోకర్ భవాని ద్వారా రూ. 5 లక్షలు నగదు తీసుకుంటుండగా, కరీంనగర్ టూ టౌన్ పోలీసులు (%ూ×% జె. అరుణ్ బృందం) దాడి చేసి వారిని పట్టుకున్నారు.స్వాధీనం:నిందితుల వద్ద నుండి పసికందును రక్షించి, విక్రయానికి తీసుకున్న నగదును (5 లక్షలను ) మరియు కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లి సాయిశ్రీ, మధ్యవర్తులు హీనా, అభినవ్, భవాని, కారు డ్రైవర్ అశోక్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**కేరళ తరహాలో పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలి**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని గ్రామీణ పేదలకు ఏటా 12 వేల బృతి ఇవ్వాలి.**

**వ్య.కా.స జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్**

**తొర్రూరు నవంబర్ 22 (తేజ న్యూస్):**



ఎన్నో ఏండ్లు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని.. కేరళ తరహాలో పట్టణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 22 శనివారం వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూరు పట్టణ జనరల్ సమావేశం సంఘం నాయకురాలు పంపన శోభ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వీరయ్య, యాకూబ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోలు డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి వీటిని కొని తినలేని పరిస్థితిలో పేదలు చేస్తున్నారు పెరుగుతున్న ధరల అనుగుణంగా నిజ వేతనాలు పెరగడం లేదు. విద్య వైద్యం భరించలేని భారంగా మారాయి జాతీయ గ్రామీణ ఉపాధి పనిలో కూడా రోజు వేతనం రూ 310 నిర్ణయించిన అమలు కావడం లేదు ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు పెంచాలి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొర్రూరు పట్టణంలో ఏడు నెలలుగా పోరాడుతున్న ఇల్లు నీరు నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ లను కేటాయించి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఎలాంటి నిబంధనలు లేకుండా భూమిలేని గ్రామీణ పేదలందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు అనంతరం 15 మందితో పట్టణ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు కుర్ర వరలక్ష్మి, రెడ్డబోయిన అరుణ, షమీనా, అమీనా, బొమ్మకంటి నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సత్తా ఏమిటో రేపటి రోజుల్లో చూపిస్తాం

**బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకుల వెల్లడి**

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



25వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశం బీసీ జేఏసీ ఏర్పాటు...బీసీ బిడ్డల్లారా మేలుకోండి.... రేపటి భవిష్యత్ కోసమైనా ఉద్యమించండి..రాష్ట్రంలో బీసీ జనాభా అధిక శాతం ఉన్న జనాభాల్లో ఇంత పిరికితనం ఎందుకంటూ, ఎదిరించి పోరాడు సాధించు అనే లక్ష్యంతో ముందుకు పోయి ఈ మరో తెలంగాణ ఉద్యమం లాగా బీసీలంతా ఐక్యమై రేపటి భవిష్యత్ భావితరానికి కావలసిన రిజర్వేషన్ను అందించేందుకు ఒక లక్ష్యంతో అందరూ బీసీ బిడ్డలు పని చేయాలని బీసీ జేఏస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక శాతం జనాభా కలిగిన బీసీ కులాలు,42 శాతం రిజర్వేషన్ కల్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొందరు దుర్మార్గ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని భీమ్రావు అన్నారు.. అదేవిధంగా, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ నాయకులు బత్తుల చంద్రం మాట్లాడుతూ బీసీ కులాలు అంతా ఐక్యమత్యంతో ఉద్యమం లాగా ముందుకు రావాలని మా యొక్క దళిత సంఘాలు కూడా మీకు సహాయం సహకారాలు మద్దతు ఉంటుందని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ జేఎస్ నాయకులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ రేపటి తరానికి మన బిడ్డల కోసం మన బావి తరానికి బీసీలకు రిజర్వేషన్ అవసరం కాబట్టి అందరూ ఆదర్శంగాకంకణ బదులు కావాలని యొక్క ఉద్యమాన్ని ముందుకు నడిపించే విధంగా మీరు ఉండాలని, ఎల్లుండి రోజున తలపెట్టిన 25వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకొని బిసి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సందర్భంగా బీసీ జేఏసీ దళిత సంఘాల నాయకులు వారు పిలుపునిచ్చారు.